
మిసిమి
చింతనాత్మక సారస్వతం
మాసపత్రిక అక్టోబర్ 2011 ₹ 20



అక్టోబరు 2

# మిసిమి

మాసపత్రిక

**"All that we are is the product of what we have thought"**

*- Dammapada.*

**సంపుటి 22** **అక్టోబరు 2011** **సంచిక 10**



*ప్రధాన సంపాదకుడు*

చెన్నూరు ఆంజనేయ రెడ్డి

*సంపాదకుడు*

వల్లభనేని అశ్వినీకుమార్

*సహాయ సంపాదకుడు*

కాంద్రేగుల నాగేశ్వర రావు

*సమాలోచక మండలి*

అన్నపరెడ్డి బుద్ధఘోషుడు

డాక్టర్ జె. లక్ష్మిరెడ్డి

డాక్టర్ జయధీర్ తిరుమల రావు

డాక్టర్ ఈమని శివనాగి రెడ్డి

కుర్రా జితేంద్రబాబు

ముంగర జాషువ

*సంస్థాపక సంపాదకులు*

**రవీంద్రనాథ్ ఆలపాటి**



*Printed & Published by*

Bapanna Alapati

at **Kala Jyothi Process Pvt. Ltd.,**

1-1-60/5, R.T.C. 'X' Roads,

Musheerabad, Hyderabad - 500 020.

Ph. 040-27645536

E-mail : misimi_monthly@yahoo.in

e-magazine : www.kinige.com/misimi

ప్రతి : ₹20 సంవత్సరానికి : ₹240

విదేశాలకు ప్రతి : $ 2.50 సంవత్సరానికి : $ 25

*మీ చందా* **మిసిమి** *పేర పై చిరునామాకు పంపండి.*

మరిన్ని వివరాలకు 64వ పుట చూడండి.


# ఈ నెల...


కమ్మతెమ్మెరలు ............ 3

గాందీబొమ్మ ............ 5
*– డాక్టర్ పులికంటి కృష్ణారెడ్డి*

నన్ను ప్రభావితం చేసిన పుస్తకాలు ............ 9
*– అబ్బూరి ఛాయాదేవి*

తెలుగు సాహిత్యంలో దళిత సంస్కృతి ............ 11
*– డాక్టర్ కొలకలూరి మధుజ్యోతి*

రాములమ్మ రమాదేవి ............ 14
*– పరిణతవాణి*

బౌద్ధం – ఆచరణలో సంశయాలు ............ 21
*– డాక్టర్ వావిలాల సుబ్బారావు*

చింతామణికి మూలాలున్నాయ్ ............ 23
*– డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజు*

వీణాభ్యుదయం ............ 26
*– డాక్టర్ నండూరు పార్థసారథి*

అగ్ని – అమృతం ............ 32
*– డాక్టర్ పాతూరి తేజేంద్ర*

రామాయణానికి అక్షరాంజలి ............ 36
*– కాంద్రేగుల నాగేశ్వరరావు*

ఎడారి దారి ............ 38
*– వి. అశ్వినీకుమార్*

తమిళనాడులో ప్రాచీనమైన ఊర్లు–పేర్లు ............ 42
*– డాక్టర్ పెదపాటి నాగేశ్వరరావు*

నాకు తెలియని మా నాన్నగారు! ............ 45
*– తిరుమల నీరజ*

కేశవదేవ్ జ్ఞాపకాలు ............ 49
*– సీతాలక్ష్మి*

ఐన్‌స్టీన్ (ఆరోహణ–8) ............ 51
*– ముక్తవరం పార్థసారథి*

ఫిడేల్ రాగాల పఠాభి ............ 56
*– నందన*

చదవండి (పుస్తక పరిచయం) ............ 61


| | | | | |
|---|---|---|---|---|
| *ముఖచిత్రం* | : | ధర్మరక్షణ | : | ఆర్కేంజెల్ మైఖేల్ |
| | | చిత్రకారుడు | : | గిడో రెని (1575–1642) |
| *రెండవ అట్ట* | : | అక్టోబరు 2 | : | చిత్రకారుడు : కేశవ్ |
| *మూడవ అట్ట* | : | పొయ్యివెలిగింది | | |
| | | చిత్రకారుడు | : | ద్రోణాదుల గోవిందరాజులు |
| *చివరి అట్ట* | : | విజయోల్లాసం | : | చార్లెస్ **I** |
| | | చిత్రకారుడు | : | వేన్ డైక్ (1599–1641) |

(వివరాలు : **48**వ పుటలో)

వేదగానం మూడు స్వరాలతోనే జరిగింది. మనిషి స్వరజ్ఞానం ప్రకృతినుంచే నేర్చుకుని ఉండాలి. సప్తస్వరాలను గుర్తించి వాటిని తంత్రులపై స్థిరీకరించటం మానవేతిహాసంలో ఒక మనోహర దశ. తన ఆనందం కనటంలోను–వినటంలోను దాగిఉందని గుర్తించటం మనోజ్ఞవిషయం. సంగీత వాద్యాలలో వీణకున్న విశిష్టస్థానం మరోవాద్యానికి లేదేమో. సాక్షాత్తూ సరస్వతి ఒడిలోనే స్థానం పొందింది. అటువంటి వీణావాద్యపు అభ్యుదయాన్ని గురించి నండూరి పార్థసారథి, మానవనాగరకత, సంస్కృతులతో ముడివడిన వీణ వివిధ దశలను, సోదాహరణంగా చరిత్ర సాక్ష్యాలతో, విశదీకరించారు.

మన వ్యక్తిత్వం రూపుదిద్దు కోవటంలో పుస్తకాల ప్రభావం చాలా ఉంటుంది. అనువంశిక లక్షణాలను డి.ఎన్.ఏ తరువాతి తరాలకు అందించినట్లుగా పుస్తకాలద్వారా తమ అనుభవాలను భావితరాలకు రచయితలు అందిస్తారు. ఉత్తమమైన రచనలు వినోద విషాదాలను పరిచయం చేసి, కష్టాలను కడగండ్లను తట్టుకోవడానికి మనల్ని సిద్ధం చేస్తాయి. ద్వేషాన్ని ప్రేమతో జయించమని ఉద్బోధిస్తాయి. ఎంత గొప్ప రచయితలైనా ముందు తరాల రచనల ద్వారానే తమ జీవితాన్ని, రచనలను సరిదిద్దుకుంటారు. వారి అనుభవాలను అందించటమే 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకాలు' శీర్షిక, అబ్బూరి ఛాయాదేవి రచనతో మొదలు పెడుతున్నాం.

అక్టోబరు 2 అంటే గాంధి పుట్టినరోజుగా చరిత్రలో లిఖించబడింది. గాంధీసుద్దులను ఈనాటి పరిస్థితులలో ఒక సామాన్యుడు ఎలా పాటించగలడు? పులికంటి కృష్ణారెడ్డి చిక్కని మాండలికంలో సామాన్యుని సంకటాన్ని చక్కిలిగింతలతో ఏకరువు పెట్టారు.

పూసపాటి పరమేశ్వరరాజు రామాయణ దృశ్యాలకు లిపికళ ద్వారా ఒక కొత్త కోణాన్ని ఆవిష్కరించారు.

పులిచంపిన లేడి నెత్తురు ఒంటికి పూసుకోలేనని, తత్త్వాల పేర విప్లవాల పేర ఒకరినొకరు హతమార్చుకోవటం ఎంత దారుణమో తిలక్ తన ఆవేదనను ఎలా వెల్లడించారో 'అగ్ని–అమృతం'లో చదవండి.

ఈ యుద్ధం ఏ శాంతి కోసం? ఈ ప్రశ్నకు చరిత్ర ఇంతవరకు సమాధానం చెప్పలేక పోయింది. కానీ ధర్మరక్షణకు కత్తి పట్టవలసిందేనా? ఈ నెల ముఖచిత్రం ఆలోచనలను రేకెత్తిస్తుంది.



**– సంపాదకులు**

# కమ్మతెమ్మెరలు

**ఉ**త్తరాలతో పలకరించే పాఠకులకు అభివందనాలు. ఎంతో ఆసక్తితో
**మిసిమి** చదివి మీ అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్రాస్తున్నందుకు
మా ఆనందాన్ని తెలుపుతూ, చేవగల్గిన ఉత్తరానికి **'సిద్ధార్థ'**
పుస్తకం బహుమానంగా పంపుతున్నాము!

✶ "...***మిసిమి*** ప్రతిమాసం అందుతూనే ఉంది. మాసం పెరిగే కొలదీ పత్రిక స్థాయి పెరుగుతూనే ఉంది. పత్రికానిర్వహణకు మీ నిబద్ధతకు అభినందనలు. ముఖ్యంగా ఆగష్టు మాసంలో ప్రచురించిన దాశరథి ఉత్తరం, జితేంద్రబాబు వ్యాసం ద్వారా ఎన్నో కొత్తవిషయాలు తెలిశాయి. దాశరథి నాకు బాగా తెలుసు. చివరి మూడు దశాబ్దాలు సన్నిహిత పరిచయం అయినా లేఖలో చాలా అంశాలు నాకు కనువిప్పు కలిగించాయి. డా. బదులు డాక్టరు అని అజంతంగా రాస్తే బాగుంటుంది.

...వ్రాశాడు బదులు రాశాడని రాయవచ్చుగదా! వ్యాసాలలో గ్రాంథిక ప్రయోగాలు అధికం. వాటిని వ్యవహారికంలోకి మార్చడం ఈనాటి అవసరం..." **– వెలగా వెంకటప్పయ్య,** తెనాలి

✶ "...ఇప్పుడే ***మిసిమి*** పత్రిక చేతికొచ్చింది. దాశరథి కృష్ణమాచార్యగారి ఉత్తరం చదివి కంటనీరు పెట్టా. కర్ణాటభాష వ్యాసం చదువుతుంటే శ్రీనాథుడుతో ఆ ప్రాంతాలన్నీ తిరిగినట్లే ఉంది. గోర్కి అమ్మ గురించి చాల మందికి తెలియని విషయాలు, ***మిసిమి*** స్థానం ప్రత్యేకం మరెవరూ పూరించలేనిది..." **– కాట్రగడ్డ దయానంద్,** కథారచయిత, గుంటూరు

✶ "...***మిసిమి*** ఆగష్టు సంచికలోని వ్యాసాలు అన్నీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా దాశరథి ఉత్తరం హృదయాన్ని కలిచివేసింది. 'ప్రాచీనకాలంలో తెలంగాణా గడ్డపై జన్మించి తెలుగు సాహిత్యవీథుల్లో కవితా విన్యాసాలొనర్చిన కవీశ్వరులందరి గూర్చి' జితేంద్రబాబు గారు వ్రాసిన వ్యాసంలో ఆయా కవుల రచనలు తెలుగులో వ్రాసినవో, సంస్కృతంలో వ్రాసినవో తెలిపితే బాగుండేది. తీరప్రాంత కవులైన తిక్కన, శ్రీనాథులను గూర్చిన ప్రస్తావన, నెల్లూరు ప్రాంతీయుడైన నన్నెచోడుని రచనను ఉటంకించటం అప్రస్తుతము. గుంటూరు జిల్లావారుగా ప్రసిద్ధులైన కాకునూరి అప్పకవి, తెనాలి రామలింగ కవులను తెలంగాణాలో చేర్చారు. ఇక 'నీతి సారము'ను రుద్రమదేవి రచనగా చెప్పారు. అది ప్రతాప రుద్రునిదిగా సాహిత్య చరిత్రకారులు గుర్తించారు. భాస్కరరామాయణం గూర్చి ఒకచోట భాస్కరకవి వ్రాశాడని, మరొకచోట మల్లికార్జునుడు వ్రాశాడని వ్రాశారు గాని అది బహుకవి కృతమని చెప్పలేదు..." **–సూర్యదేవర రవికుమార్,** గుంటూరు

✶ ".....ఆగష్టు సంచిక విలువైన విజ్ఞానాత్మకమైన చింతనాత్మక సారస్వతంతో నిండి దాచుకోదగినదిగా వుంది. అభినందనలు..." **– దాట్ల దేవదానం రాజు,** రచయిత, యానాం

✶ "...ఆగష్టు 2011 సంచిక ***మిసిమి***లో మీరు ప్రచురించిన "నాజీవితం ఈ వుత్తరం ద్వారా బతికేవుంటుంది" దాశరథి కృష్ణమాచార్యుల వుత్తరం చదివితే నా మనస్సు వికలమయింది. ఒక్కసారిగా నన్ను యాభైఏళ్ళ వెనక్కి విసిరేసింది. 1958 నాటికి దాశరథిగారు ఆకాశవాణిలో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్‌గా వున్నారు. అప్పుడప్పుడే ఆధునికనాటకంలో పైకివస్తున్న నన్ను అభిమానించేవారు. తన దగ్గర అసిస్టెంట్‌గా ఉన్న ఓ అమ్మాయిని పిలిచి మనం ప్రారంభించిన యువవాణి కార్యక్రమంలో చాట్ల శ్రీరాముల్ని ఒక యువతరంగంగా పరిచయం చెయ్యాలి, ఆయన ఇంటర్యూ రికార్డ్ చెయ్యండని ఆదేశించారు. మరుసటి వారం ఆ ఇంటర్యూ ప్రసారమయింది....

...ఆ ఇంటర్వ్యూ చేసినావిడ ఎవరోకాదు తదుపరి కాలంలో ఎలక్షన్ కమీషనర్‌గా, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్‌గా విశేషఖ్యాతి నార్జించిన డా॥.వి.యస్. రమాదేవి. ఆవిడ నాటకాభిమాని కూడా. తదుపరి ఢిల్లీలో మా నాటకాల్ని చూసి అభినందించారావిడ.

...పైన ఉదహరించిన దాశరథిగారి ఉత్తరంలో వారు తమ్ముడుగా ఉదహరించిన వారెవరో కాదు, దాశరథి రంగాచార్యగారు "నాజీవితయానం" ద్వారా "చిల్లర దేవుళ్ళు" నవల ద్వారా ఆంధ్రదేశానికి చిరపరిచితులు. 1951 వరకూ డోర్నకల్ రైల్వే పాఠశాలలో అధ్యాపకుడుగా వున్నారు. నేను కూడా ఆ కాలంలో రైల్వే ఉద్యోగిగా డోర్నకల్‌లో ఉద్యోగం చేయడం నా అదృష్టం. వారినీ నన్నూ ఒకే వేదికమీద సత్కరించి సంబరపడిపోదామనుకున్న ఉమ్మడి శిష్యుడు ఈ ఏటే మరణించడం నా దురదృష్టం. రేడియోనాటకాల్లో నాకు ఊపిరిపోసిన బుచ్చిబాబు, దాశరథి అకాలమరణం అన్నింటికీ మించిన దురదృష్టం..."

**– చాట్ల శ్రీరాములు,** హైదరాబాదు

✶ "...ఆ సరస్వతి తన మానస పుత్రిక ***మిసిమి*** ని భువికి పంపించిందనేది సత్యము గాక సత్యము. బందరుకు గల పేర్ల గురించి మచిలీపట్నం అనుదానికి ఇప్పటి వరకు తెలిసిన అర్థమునకు భిన్నమైన అర్థం 'ఈనాడు' కార్టూనిస్టు శ్రీధర్ అందించడం ముదావహం..." **– చక్కా చెన్న కేశవరావు,** కావలి

✶ "...*మధురవాణి మాటామంతి* లో విశ్వనాథ వారిని పలకరించటం సరికొత్త ప్రక్రియ. ఇటువంటివి మరికొన్ని ప్రచురించగలరా..." (వాయిస్ మెయిల్) **– అరుణ,** జనగాం

✶ "...ఈ నెల పత్రికను ఇప్పుడే అందుకున్నాను. 'మో' నివాళి రాసిన వారి పేరు వేయాల్సింది. ఆయన గురించి సీతారాం, గౌరీశంకర్‌ల స్మృతులు ఎన్నో విషయాలు తెలుపుతున్నాయి..." **– పి. సాంబశివరావు,** గుంటూరు

✶ "... ప్రతినెలా సాహితీ అభిమానుల పాలిట వరంగా ఆవిర్భవిస్తున్న ***మిసిమి*** చేస్తున్న సాహితీసేవ వెలకట్టలేనిది. ప్రామాణికమైన రచనలేగాక మున్నెన్నడూ తెలియని అలనాటి సాహితీ సమాచారం ***మిసిమి*** ద్వారా పొందగలుగుతున్నాము. ఆ కోవకు చెందిందే *కర్షకకవి ఏటుకూరి వెంకటనర్సయ్య* గారి శతజయంతి నివాళి వ్యాసం.

...ఇక ఈ నెల అందించిన 'మో' ప్రత్యేక వ్యాసాలుకూడా సందర్భ శుద్ధితో కూడి 'మో' ఆవిష్కరించిన కవితల నేపథ్యాల విశ్లేషణల సమాహారమైన సీతారాం గారి వ్యాసం చక్కగా వుంది. *ప్రాచీన శాసనాలు విద్యావిధానం* వ్యాసం ద్వారా ఆనాటి విద్యావిధానంతో పాటు పలు చారిత్రక సత్యాలు తెలుసుకోగలిగాము. ఇక ***మిసిమి*** ముఖ చిత్రాల గురించిన అనుభూతిని చెప్పడానికి అక్షరాలు సరితూగవు..." **– అమ్మిన, శ్రీనివాసరాజు,** బాలల కథారచయిత, ఖమ్మం

✶ "...ముక్తవరం గెలీలియో గురించి– సాధారణంగా ధ్రువ నక్షత్రం ప్రయాణీకులకు దారి చూపుతుంది. పక్షుల వలసలకు కూడా యిదే ఆధారం. ఈ మాట అన్నది ఎవరు? పక్షుల వలస భూమి ఉత్తర దక్షిణ ధ్రువాల ఆకర్షణ (మాగ్నెటిక్) శక్తిపై ఆధారపడి వుంటుంది. కాని ధ్రువ నక్షత్రం పై కాదు. మరో విధంగా వుంటే అది ముక్తవరం వారు నిరూపించాలి..."

**– వి.ఎ.ఆర్.రంగారావు,** మద్రాసు

* ఈ మాట రాసినవారు జె.బ్రొనొస్కి (The Ascent Man); ముక్తవరం తెలుగు చేశారు.

✶ "...***మిసిమి*** పత్రికలో సంస్కృతీ సాహిత్యంలోని వాస్తవాలను ప్రతిబింబించే విధంగా వ్యాసాలను ప్రచురిస్తూ విజ్ఞానాన్ని పాఠకులకు అందిస్తున్నారు. అంతేగాకుండా క్షేత్ర పర్యటన ఆధారంగా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించబడిన వ్యాసాలను ప్రచురిస్తునందుకు ఆనందంగా ఉంది. క్షేత్రపర్యటన ఆధారంగా వ్యాసాలు వ్రాసే వారిని ప్రోత్సహించాలని కోరుకుంటూ..." **– డాక్టర్ బాసని సురేష్‌కుమార్,** వరంగల్

✶ "...పత్రిక మార్పు చేసినప్పటినుంచీ చదివిస్తోంది. ఇప్పుడు ***మిసిమి*** రీడబిలిటీ బాగా వుంది. మీరు ప్రచురిస్తున్న వ్యాసాల పరిధికూడా చాలా విస్తృతంగా ఉంది..." **– వైకుంఠం,** చిత్రకారుడు, హైదరాబాద్.

✶ "...ఎండిపోయిన కవితలు ఎవరివైనాసరే వేయకండి. మీ పత్రిక విలువ దిగజార్చకండి..."**– వి.రామకృష్ణ,** గన్నవరం.



# గాంధీబొమ్మ!

- పులికంటి కృష్ణారెడ్డి

*వాక్యాల చివర క్రియారూపం మారిస్తే యాస కాదు కదా- పులికంటి మాండలికం బ్రతుకులోంచి వచ్చినది. పాఠ్యపుస్తకాలు-పట్టణం చదువులు తెలియని అమాయకుని భాష! అమాయకుడే కాని తెలివితక్కువ వాడు కాదు. అతను చెప్పే సామెతలు వినండి - ఉపమానాలు చూడండి. అవి జీవితానికి అద్దంపడతాయి. మనం బ్రతకాల్సిన తీరు - బ్రతుకుతున్న దారి, పాటించవలసిన విలువలు - ఇప్పడు మనం ఇరుక్కు పోయిన చట్రం - ఇవన్నీ విశదంగా చెప్పే అమాయకుడు. సన్నని సూదులతో గుచ్చే ఆక్యుపంచర్ వైద్యం లాంటిది పులికంటి ముక్తాయింపు. ఏ ప్రాంతం వారికైనా తేలికగా అర్థమవుతుంది. ఎందు కంటే - బ్రతుకుతీరు ఎక్కడైనా ఒక్కటేకదా- గాంధీ పుట్టిన దేశంలో అబద్ధాలకు, అన్యాయాలకు, హింసకు కొదవలేకుండా పోయింది. ఒక సామాన్యుడు నీతిగా బ్రతకలేని స్థితి దాపురించింది.*

ఈ పొద్దు గాందీ పుట్టినదినం! నాకుతెల్సి ఇట్టామాదిరి పుట్టినదినాలు ఎన్నొచ్చినాయో? ఎన్నెన్ని పాయ్‌నాయో? నేనేఁవన్నా పట్టించుకుణ్ణానా పాడా? వాటిపాటికవ్వి వచ్చినాయి. వచ్చినట్టే పొయ్‌నాయి. నాపాటికి నాదోవన నేను పోతానే ఉండా. అయినా నాపుట్టినదినం నాకుతెల్సి ఏడిస్తేగదా ఈ పుట్టినదినాలు; సింగినాదాలు పట్టించుకుండే దానికి? అప్పిటికీ అప్పుడెప్పుడో ఒకసారి మాయమ్మను అడిగితే... "నలగాంపల్లిలో తొలీతగా బార్తం జరిగిందే? అప్పుడుగదంట్రా నువ్వు నేలమింద పడింది. అయినా ఈ కలిగినోళ్ళ కళ్ళేదుపులు మనకెందుకు లేరా?" అనె.

నిజఁవే గదా? కొవ్వెక్కినోళ్ళు కొవ్వొత్తులు ఆర్పుకుంటూ ఉంటే తిరగబోతలోకి అంత తిరిపింసఁవురుకు నోచుకోలేకుండా తిప్పలుపడేవాళ్ళు పద్తానే ఉండారు.

అయితే ఈ పొద్దు ఒకదినంమాత్రం ఉన్నోడు లేనోడు ఇద్దరూ ఒగ్గిటై పోతా ఉండారు. మహన్నబావుడి పుట్టిన పండగ ఏడిగ్గా చేసుకుంటూ ఉండారు. ఎండలకాసే ఈ బూమండలఁవంతా ఈపొద్దు పండగచేసుకుంటా ఉండారంటే అదేఁవంత అల్పసొల్పమైన కతగాదే? ఈ చేత్తోచేస్తే ఆచేత్తో మర్సిపాయ్ నీయబ్బ నాకేంగావాలనే ఈ జనం ఆయన్ను మాత్రం మర్సిపోలా? ఆకాడికి మేలే! అంటే–ఆకత చెప్పుకోవాల్సిన కతే! ఆ పొద్దు ఈ పెద్దాయనమాట మంత్రఁవయింది. హుఁ! మాట మంత్రమయ్యేదంటే మాట్లా? దానికెంత నిష్టుండాల? ఎంత నీమం ఉండాల. ఎంత గురి ఉండాల? ఇవన్నీ ఆ ఎఁవికలగూట్లో గూడుకట్టుకున్నాయి కాబట్టే ఆయన మహాత్తుడైనాడు. ఆ మహాత్తుడి మాట మంత్రఁవయింది. ఆ మంత్రంలో మనసెగతి తిరుగులేని యంత్రఁవో తంత్రఁవో అయింది. తెల్లోణ్ణి తరిఁవి తరిఁవి కొట్టింది. మనకు సొతంత్రం వచ్చేసింది! ఇదంతా ఆయన చేతిచలవే అనుకొని మనఁవంతా మర్సిపోకుండా ఈ పొద్దు పండగ చేసుకుంటా ఉండాం. ఎట్ట చేసుకుంటూ ఉండాం? అంటే – ఏడ్సేదాని మొగుడొస్తే నా మొగుడూ –వస్తాడన్నెట్టు. అయినా అది ఏరేకత!–

ఏది ఎట్టయినా గాందీ పుట్టినదినం ఈ జాతికి ఇంకా గుర్తుండాది. దానికి ఎవుడైనా సంతోషిచాల! "సంతోసించి నాఁవులే! ఇంతకూ నీ ఏడుపేందీ?" అంటే–

మాయబ్బతో చెప్తా ఉండా. నేనెప్పుడూ గాందీ పుట్టిన దినాన్ని పట్టించుకోలా. అది ఎందుకో గానీ ఈ పొద్దు జల్మానికొక శివరాత్రి అన్నెట్టుగా పట్టించుకోవాల్సిన బుద్ధి పుట్టె. అయితే ఈ పొద్దు నేనేం చెయ్యాల! అదే నన్ను పట్టుకుణ్ణె సంగటం!

---

డాక్టర్ పులికంటి కృష్ణారెడ్డి (1931 – 2007)

అయితే ఈ పొద్దంతా ఏం చెయ్యాలంటే? ప్రకాశింపంతులు మాదిర్తో తెల్లోడి తుపాకి గుండుకు గుండేఁవన్నా చూపించాల్నా? పన్లే. తిలక్ మాదిరి 'సొతంత్రం నా జన్మహక్కని అరవాల్నా? ఇప్పుడెందుకు? పోనీ! అల్లూరి సీతారామ రాజు మాదిర్తో అడువుల మిందపడి పోరకలాడాల్నా పనేలే. పోలీసోళ్ళచేతుల్లో లాటీకట్టె దెబ్బలు తినాల్నా! జైలుకు పోవాల్నా? ఏంపన్లే. అయితే ఇంకేంచెయ్యాల?

ఈ పొద్దు పొద్దుగూట్లోపడేదాకా ఆపద్దం చెప్పకూడదు. అదేఁవన్నా గానీ అగ్గురారం కొల్లపోనీ ఆడి తప్పకూడదు. పరాయి ఆడదాన్ని కన్నెత్తి చూడకూడదు. ఒకరిని హింస పెట్టకూడదు. అని తీర్మానం చేసుకుణ్ణా!

కట్టెకడతేరి పోయ్‌నా జీవుడుమటుకు మనచుట్టుపక్కల్నే చుట్టకలాడ్తా ఉంటిందని మనోళ్ళు నమ్ముతారు. ఈ చుట్టుపక్కల్లో గాందీజీవుడే తిరగలాడ్తా ఉంటే నిద్దర లేస్తానే నేనిట్లా నిర్దారించుకుణ్ణిందానికి ఆ జీవుడికి ఎంత కుశాలవితిందో? ఇట్టా అనుకుండే కుందికి ఆ జీవుడి కతేఁవోకానీ నాకుమటుకు శానా కుశాలేసె. ఆ కుశాలతో తెంపుగా పైకిలేసినా!

ఆ మద్దె ఎప్పుడో ఇజయవాడకు పొయ్యుంటి. ఇంటిపేరు పురాణం అయినా ఆయన పారాయిణం చేస్తా ఉండేది- నేటిబార్తంలో రాఁవాయిణఁవే గదా? అటుమంటోళ్ళను కల్సుకుండేది గూడా ఒకబాగ్గెఁవే గదా? అని ఆయన ఇంటికి పొయ్యుంటి.

ఆయన ఈమాట ఆమాట మాట్లాడ్తావుండి ఆడొక గాందీబొమ్మ ఉంటే దాన్నెత్తి నా చేతికిచ్చె! ఇచ్చింది ఒకపెద్దాయన. ఇచ్చిందా అంతకంటే ఎంతో పెద్దాయన్ను. ఇద్దురి మిందుంటే బగిత్తో తీసుకుంటి. బద్రంగా తెచ్చి ఇంట్లో పెట్టుకుంటి. ఇప్పుడు చక్కా పొయ్ ఆ బొమ్మ ముందర నిలబడుకుణ్ణా!

పిచ్చోడు తాత! బోసినవ్వులు నవ్వతా ఉండాడు.
బోడితలలో పిలక బోసినవ్వుల మొలక
కలిసి ఏమో పలుక కదిలాయి లోకాలు!

– అని శంకరంబాడి సుందరాచారి పాడతా ఉణ్ణె పాట మణుసులో మెదిలో కుందికి రొండుచేతులెత్తి దణ్ణంపెట్నా. దయిర్నంగా ఎలబార్నా.

"యాడకి లేసిసక్కా పోతావుండావే? ఈ పొద్దు గాందీ జయంతి గదా? కడగోటు బిడ్డె కాలేజీకి పోవాలంటనే? ఆడేందో ఊరేగింపు ఉండాదంట్నే!

"ఊరేగమను. నేనేఁవన్నా వద్దన్నానా?"

''నువ్వెందుకు వద్దంటావులే? అదేఁవన్నా దుడ్డుదుగ్గాణితో ముడిపణ్ణెపనైతే పరవాలే. అది సరేగానీ నిన్ననంగా చెప్తిని గదా? ఆ బిడ్డెకు మన మూడురంగుల జండా వొగిటి కావాలని, ఇద్దో తెస్తానంటా పోతివి. ఆ మాట ఎట్టపాయెనో కప్పతినేసిపాయ. ఈ పొద్దు లేసిసక్కా పోతావుండావు."

ఆ మాటే మర్సిపోయ్‌నా. ఇప్పుడేం చెయ్యాల్రా నా సాఁవీ అనుకుండేకుందికి నా గుండెల్లో రాయిపడె. కొంచేపు నీళ్ళు నఁవిల్నా. నీళ్ళు నమల్తా అట్నే నిలబడుకుంటే నెత్తిన ఏం పడ్తుందో అనుకోని-

"నిన్న పొద్దుగూకులూ అదేపని గదా? ఆ గాందీరోడ్లో చిన్నబజార్లో నేనుఎక్కి దిగని అంగిడే లేదనుకో. ఎవర్ని అడిగినా సీజను కాదే? అనేమాటే. గాందీరోడ్లో ఉండుకోని గూడా గాందీజయంతి ఎప్పుడో తెలవకుండాపోతే ఇంకేడపొయ్ ఎవుర్తో చెప్పుకోని ఏడవాల?

"ఆహాహా! అదెవితో నాబోటిది గాచ్చారంచాలకుండా గెరడసేవకుపోతే ఇంట్లో మొగుణ్ణి గండుచీఁవ ఎత్తుకోని పొయ్యిందంట. అట్టుండాదిగదే నువ్వుబొంకేది. ఈ పొద్దన్నా ఆ మహాత్ముణ్ణి తల్సుకోని నిజంచెప్పరాదా? ఆ నాలగాళ్ళమండపంకాడ కుప్పలుపోసి అమ్మతావుంటే నిన్ననే నేను కొనుక్కొనొచ్చి పెట్టుకున్నాన్లే!"

మా బాశాలి పకపక నవ్వతావుంటే నేను గాందీబొమ్మకల్ల చూసినా. తాత ముసి ముసిగా నవ్వతా ఉండాడు. వంచిన తలెత్తకుండా బయిటపణ్ణా. బయిటపణ్ణా బాద?....

అపద్దం చెప్పకూడదు అనుకుంటనే చెప్పేస్తిని గదా? అని మణుసేఁవో యాదనపడ్తా ఉండాది. లోకం యాణ్ణోపెట్టుకోని నడస్తా ఉండా. ఆడెపుడో ఒక మిడిగాళం పిలగాడు. శానా ఉతాళంగా సైకిల్ తొక్కుకోని వస్తా ఉండాడు. వాడికి ఉణ్ణెట్టుండి ఒక రిచ్చా అడ్డమొచ్చె వాడు అట్ట తిప్పి ఇట్ట తిప్పి కడన నామిందికే తిప్పె. నేనీ లోకంలో ఉంటేగదా- తప్పించు కుండేదానికి? తగలాల్సినన్ని దెబ్బలు తగల్నే తగిలె.

ఆ దెబ్బతో అరికాలిమంట ఉచ్చికెక్కనే ఎక్కె ఇంకచూస్కో నాసాఁవి రంగా? ఆ పిలగాణ్ణి పట్టుకొని ఈ చెంపా ఆ చెంపా అదరగొడ్తి!

ఒక చెంపమింద కొడ్తే ఇంకొకచెంప చూపించ మనె గాందీ. అయితే నేనేం చేసినా? నా మాదిర అగుముడి యదవ ఈ లోకంలో ఎతికినా దొరకతాడా? నిద్దర లేస్తానే అనుకుణ్ణింది ఏంది? ఇప్పుడు చేస్తా ఉండేది ఏంది? అనే ఆలోచన కడుపులో పడేకుందికి కాలుముందుకు కదల్లా!

అప్పుడు ఆడికొక కారొచ్చి నిలబడె. ఆకారు నాలుగుబార్ల పొడుగుండాది. బలే నాజూగ్గా ఉండాది. ఆకార్లో కూసోనుండే వాడు ఒక చిన్న గున్న ఏనిగ మాదిర్తో ఉండాడు. వాడు ఏసుకొనుండే సిల్కుజుబ్బా రేపటెండకు తళతళమెర్సిపోతా ఉండాది. నోట్లోఉండే సిగరెట్టుకూడా తియ్యకుండానే 'కొండమిందికి పొయ్యేదోవ?' అనడిగె!

వాడు అట్టా అడగతావుంటే వాడి నోట్లోవుండే సిగరెట్టు 'చెప్తావా? లేదా?' అని పొగలు కక్కతా నామిందికి ఎగిరెగిరి పణ్ణెట్టుండాది. అది గెఁవనించేకుందికి నిజంచెప్పొద్దూ! – నాకు ఒళ్ళట్నే రగిలె.

"ముందు నువ్వు కారు దిగు. ఏం కావాల్నో మల్లా అడుగు!" అంటి.

వాడు నన్నొకమాదిరిగాచూసె. అట్టాచూస్తానే నోట్లోవుండే సిగరెట్టు చేతికి తీసుకుండె. చిటికినేలికొన సిర్నవ్వులు పూయిస్తావుంటే దాన్నట్టా తడ్తాతడ్తా ఉంటే రాలేబూడిద గాలితో కల్సి రాగాలు తీస్తా ఉండాది. వాడు చూపుల్లోనే నన్నట్టా ఇదిలించికొట్టేసి వాడిదోవన వాడుపాయ.

వాడట్టాపాయ. నామణుసు మహత్తుడిమిందికి మల్లె!

ఈ దేశింలో నోటికొచ్చినట్లు వాగేదానికి... మాట్లాడేదానికి సెగితుంటే చెయ్‌చేసుకునే దానికి ఇంకాచెప్తే అట్టట్నే తలకాయిలుగూడా లేపేసేదానికి మహన్నబావడు దోవ చూపించి పుణ్ణెంకట్టుకుండె. ఆయన పుట్టినదినంలో కూడా పుట్టుదరిద్దుణ్ణి నేనొకడికి దోవ చూపించ లేకుండా పోతినే! అని యాదనమిగిలె. అయితే ఏఁవి లాబం? అందుకే నా యదవ బుద్దిని తిట్టుకుంటా ఏగబడిపోతా ఉండా.

ఒక చిన్నది. లేత తమలపాకు మాదిర్తో నవనవలాడ్తా ఉండాది. రంగు! పచ్చిపసుపు కొమ్ము, నీలాలా? అవ్వి నల్లనేరెళ్ళు. ఆ సోకులాడి పిల్లది వాటిపాటికి వాట్ని అట్నే ఇడ్సి పెట్టేసి ఉండాది. అవ్వి ఈపంతా పాయలుపాయలుగా యాపించి యాలాడ్తా ఉండాయి. ఆ కురుల కల్లా చూస్తావుంటే ఎప్పుడో యాణ్ణో ఇన్నానొక పాట. "కొప్పుయిప్పి కురులునీపై కప్పుతానురా!" అని. ఆ పాట మణుసులో మెదిలె. ఈ చిన్నది, యాచిన్నోణ్ణి ఈ కురుల్లో కప్పేదానికి పోతా ఉండాదో? అదురుష్టవంటే వాడిదే! – ఆ అదురుష్టం నాది కాకూడదా? ఆ చిన్నోణ్ణి నేనే అవగూడదా? అని ఆశకు పోతావుంటే! 'రగుపతి రాగవ రాజారాం!' గంటసాల పాట చెవల్లోపడె. ఉలిక్కిపడ్తి. ఆ చిన్నదాని కురుల్లో చిగులుకుణ్ణె చూపుల్ని బలింతంగా మళ్లించుకుంటి.

ఎదురుంగా బాలకిష్ణ!

"ఆలోచన తమ అదీనంలో ఉంటేమాత్రం మణిసి సోదీనంలో లేకపోతే ఎట్టబ్బా? బతికి బాలాలని లేదా ఏఁవి? పోనీ? ఈ పొద్దు నాబాద ఎవుర్తో ఎలబోసుకోవాలని యాదనపడ్తా ఉంటే నువ్వే దొరికినావు. అదురుష్టఁవంటే నీదే పద పద పోదాం!" అదురుష్టఁవా? బాగుండాదేకత? ఇంతకూ ఏందిరా నీబాద?

"ఒరే ఒరే! నీతోవచ్చిన బాదేయిది. తల్సుకుంటే తాళలేవు. అదేగదా వద్దనేది. పద నిమ్మళిగా ఆడేడన్నా కూసోనిచెప్తా. చెవల కెక్కించుకుందువుగానీ...." "ఈ పొద్దు మహన్నబావుడు పుట్నేదినం. గాందీజయంతి గదా. యాడికి పొయ్యేదిలే. ఆ గాందీసాచ్చిగా యాడా కూసుండేదిలే." "అయ్యో! అదేగద నాబాదసాఁవీ! వచ్చొచ్చి ఈ బాద తీర్సుకోవాలనే గదా నేను ఎలబారింది."

"నాతోచెప్తే తీరిపోతుందా?"

"అరే పిచ్చోడా! మణిసి మణిసికి ఒక మణుసు ఉంటిందని... ఆ మణుసును ఏదోవొక బాద పట్టుకొని పీడిస్తానే ఉంటిందని... ఎవురికి తెలపకుండాపాయ్‌నా మన దొరలకు బాగాతెల్సురా. అందుకే సందుసందుకొక సారాయంగిడి. అదుక్కొక్క బ్రాందీ అంగిడి పెట్టించినారు. ఆడికి పొయ్ కూసుంటే అది ఎటుమంటి బాద్దైనా సరే పటాపంచల్."

రాఁవ! రాఁవ! ఒరే బాలకిష్టా! నీకు వాగిటేంది? పెట్టమంటే ఎయ్యిదండాలు ఎంచెంచిపెట్టా. ఈ పొద్దు నన్నిట్టా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=421**